# కృష్ణారావుకు అత్యధిక మెజార్టీ పక్కా..

## బూత్‌కమిటీ సభ్యుల సమావేశంలో కార్పొరేటర్లు

బాలానగర్, అక్టోబర్ 18 : కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముచ్చటగా మూడోసారి అత్యధిక మెజార్టీతో గెలుపొందడం పక్కా అని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అన్నారు. బుధవారం బాలానగర్ డివిజన్‌కు చెందిన బూత్ కమిటీ సభ్యుల సమావేశం సామ్రాట్ ప్రెసిడెన్సీలో నిర్వహించారు. ఈ సమావేశానికి వినాయక్‌నగర్, సాయినగర్‌లకు చెందిన 11 బూత్‌లకు చెందిన బూత్ కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడులూ.. కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావు చేసిన అభివృద్ధే ఆయన గెలుపుకు నాంది పలుకుతాయని తెలిపారు. బాలానగర్ డివిజన్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావుకు అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. బూత్ కమిటీ సభ్యులు అంకితభావంతో పని చేసి అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు దర్శనం శాకయ్య, మందడి సుధాకర్‌రెడ్డి, అంబటి సునిల్‌కుమార్, ఖాజా, రత్నం, మహేందర్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

**కృష్ణారావును అఖండ మెజార్టీతో గెలిపిద్దాం**

మూసాపేట, అక్టోబర్18: కూకట్‌పల్లి నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి మాదవరం కృష్ణారావు గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం డివిజన్ పరిధిలోని భరత్‌నగర్ ఈడబ్ల్యూఎస్, మూసాపేట ఓల్డ్ విలేజ్, అంబేద్కర్ నగర్, బాబు జగ్జీవన్‌రామ్ బస్తీలకు చెందిన బూత్ కమిటీల సభ్యులతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ పరిశీలకుడు మాజీ కార్పొరేటర్ నరేంద్ర ఆచార్య, డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, సీనియర్ నాయకుడు కర్క పెంటయ్య, కర్క స్వామి, రమేశ్‌యాదవ్, వెంకటేశ్‌గౌడ్, జెల్ల రాము, నాని బూత్ స్థాయి కర్యకర్తలు పాల్గొన్నారు.

**తొమ్మిదిన్నరేండ్ల అభివృద్ధిని ప్రజలకు చెప్పండి**

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 18 : ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తొమ్మిదిన్నరేండ్ల కాలంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు చెప్పాలని బీఆర్‌ఎస్‌ను గెలిపించేందుకు బాధ్యతగా పనిచేయాలని మాజీ కార్పొరేటర్ పగుడాల బాబూరావు అన్నారు. బుధవారం హబీబ్‌నగర్, ప్రగతి నగర్‌లలో బీఆర్‌ఎస్ పార్టీ బూత్ లెవల్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాధవరం కృష్ణారావు భారీ విజయాన్ని సాధించడం ఖాయమని పేర్కొంటూ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేసి భారీ మెజార్టీని అందించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షుడు గౌసుద్దీన్, స్థానిక నేతలు అహ్మద్, ముస్తఫా ఉన్నారు.



బూత్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న తూము శ్రావణ్‌కుమార్



హబీబ్‌నగర్‌లో బీఆర్‌ఎస్ పార్టీ నేతల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ కార్పొరేటర్ బాబూరావు



మోతీనగర్ పరిధిలోని శ్రారద శృంగేరి శంకరమఠంలో వైష్ణవిదేవి అలంకరణలో గరుడవాహనంపై అమ్మవారు





అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

## ఈ నెల 22న సద్దుల బతుకమ్మ 24న దసరా వేడుకలు

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 18 : కూకట్‌పల్లి గ్రామంలో ఈ నెల 22న సద్దుల బతుకమ్మ..24న దసరా వేడుకలు నిర్వహించడం జరుగుతుందని ఉత్సవాల కమిటీ కో–ఆర్డినేటర్ కంచనపల్లి నాగరాజు తెలిపారు. కూకట్‌పల్లి గ్రామంలో ప్రతియేట బతుకమ్మ, దసరా వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. బతుకమ్మ వేడుకలలో భాగంగా ఈ నెల 21న అలిగిన బతుకమ్మ కాబట్టి.. ఆ రోజున బతుకమ్మ వేడుకలకు దూరంగా ఉంటారని.. 22న సద్దుల బతుకమ్మతో వేడుకలు ఘనంగా ముగుస్తాయని తెలిపారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 24న కూకట్‌పల్లి రామాలయం వద్ద దసరా వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జమ్మిపూజతో పాటు రావణాసుర వధ కార్యక్రమాలు కొలాహలంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకలలో గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2



హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని రిషి మహిళా కళాశాలలో బుధవారం కేంద్ర ప్రభుత్వ సౌజన్యంతో టీపీ సెల్ ఆధ్వర్యంలో స్మార్ట్ ఇండియ హ్యాకథాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డిగ్రీ, ఎంబీఏ ద్వితీయ సంవత్సరాలకు చెందిన 150 మంది విద్యార్థినిలు ఇందులో భాగస్వాములయ్యారు. సమాజంలో చోటు చేసుకుంటున్న పలు రుగ్మతలు, సమస్యల నివారణకు విద్యార్థినులు తమ ప్రాజెక్టుల ద్వారా పరిష్కార మార్గాలు చూపారు. ఈ కార్యక్రమంలో వినెక్స్ ఇన్నోవేషన్ టెక్ సొల్యూషన్స్ ప్రతినిధి వినయ్, టీపీ సెల్ ఇన్‌చార్జి, హెచ్‌వోడీ లక్ష్మి తులసి, కళాశాల ఆచార్యులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

– మియాపూర్, అక్టోబర్ 18

## కార్మికులకు అండగా ఉంటా

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 18 : కష్టకాలంలో ఉండే కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని బీఆర్‌ఎస్ పార్టీ కార్మిక విభాగం నాయకుడు రవిసింగ్ అన్నాడు. హైటెక్‌సిటీలోని అరటేజ్ స్టూడియో సాఫ్ట్‌వేర్ కంపెనీలో రాజ్‌కమల్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేసి అనివార్య కారణాల వల్ల ఉద్యోగం మానేశాడు. యాజమాన్యం అతనికి సబంధించి జీతం డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టగా బాధితుడు రాజ్‌కమల్ కార్మిక విభాగం నాయకుడు రవిసింగ్‌ను ఆశ్రయించాడు. కాగా బుధవారం సాఫ్ట్‌వేర్ కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి అతనికి రావాల్సిన జీతం డబ్బులను ఇప్పించాడు. యాజమాన్యాలు కార్మికులను ఇబ్బంది పెట్టడం తగదని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాసాచారి, మనోజ్‌కుమార్, అనీల్‌కుమార్ తదితరులున్నారు.

## 31 వరకే.. ఓటు దరఖాస్తుల స్వీకరణ

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 18 : ఓటరు నమోదు దరఖాస్తులను ఈనెల 31 వరకే స్వీకరించడం జరుగుతుందని.. అర్హులైన వారంతా దరఖాస్తు చేసుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ శ్యాంప్రకాశ్ తెలిపారు. బుధవారం కూకట్‌పల్లి జంట సర్కిళ్ల కార్యాలయంలో నియోజకార్గనికి చెందిన పలు రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా, పారదర్శంగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గం ఓటరు జాబితాను ప్రచురించామని జాబితాను పరిశీలించాలని రాజకీయ పార్టీల నేతలను కోరారు. అర్హులైన వారినుంచి ఈనెల 31 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. నామినేషన్ ప్రక్రియ, ఎన్నికల ప్రచారం, పోలింగ్ నిర్వహణపై అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు.



కూకట్‌పల్లి జంట సర్కిళ్ల కార్యాలయంలో రాజకీయ పార్టీల నేతలతో మాట్లాడుతున్న ఆర్‌వో శ్యాంప్రకాశ్

ముఖ్యంగా ఆయా రాజకీయ పార్టీల నేతలు ఎన్నికల నియమావళిని కచ్చితంగా అనుసరించాలని నామినేషన్ ప్రక్రియ, ఎన్నికల ప్రచారంలో తప్పులు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈఆర్‌వోలు, ఎన్నికల సిబ్బంది, ఆయా రాజకీయ పార్టీల నేతలున్నారు.

## కోలాహలంగా బతుకమ్మ పండుగ



బతుకమ్మ ఆడుతున్న మహిళలు





కూకట్‌పల్లి గ్రామంలో బతుకమ్మ వేడుకలు కోలాహలంగా సాగుతున్నాయి. రంగురంగు పూలతో తయారు చేసిన బతుకమ్మలను ఒక్కచోటికి చేర్చి.. శ్రీరామరామ ఉయ్యాలో.. జయరామరామ ఉయ్యాలో, ఒక్కేసి పువ్వేసి చందమామా అంటూ పాటలు పాడుతూ సందడి చేశారు. అనంతరం రంగధాముని చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 18

**డిసెంబర్ 22, 23వ తేదీలలో..**

# జేఎన్‌టీయూహెచ్‌లో పూర్వవిద్యార్థుల సమ్మేళనం

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 18 : జేఎన్‌టీయూహెచ్ ఇంజినీరింగ్ కళాశాలలో డిసెంబర్ 22, 23వ తేదీలలో ప్రపంచ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని వర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ కట్టా నర్సింహారెడ్డి తెలిపారు. బుధవారం వర్సిటీ వీసీ ఛాంబర్‌లో జరిగిన సమావేశంలో వీసీ కట్టా నర్సింహారెడ్డి, రెక్టార్ గోవర్ధన్, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ తారాకల్యాణి, అలూమినీ డైరెక్టర్ జె.సురేశ్‌కుమార్, వర్సిటీ పీఆర్‌వో పి.ప్రసన్న, అలూమినీ అసోసియేషన్ అధ్యక్షుడు ఇప్పనపల్లి హరి లు పూర్వ విద్యార్థుల సమ్మేళనం 2023 గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జేఎన్‌టీయూహెచ్ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యను అభ్యసించి వివిధ రంగాల్లో స్థిరపడ్డ పూర్వ విద్యార్థులందరినీ ఒక్కచోటికి చేర్చి వారి అనుభవాలను నేటితరం విద్యాలకు అందించడమే లక్ష్యంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళాశాల పూర్వ విద్యార్థుల్లో పారిశ్రామిక వేత్తలు, సాఫ్ట్‌వేర్ రంగ నిపుణులు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు దేశ విదేశాలో వివిధ రంగాలలో సేవలందిస్తున్నారని వారందరూ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొనాలని కోరారు. వర్సిటీ జేఎన్ ఆడిటోరియంలో రెండ్రోజుల పాటు నిర్వహించే ఈ వేడుకలలో ఆటపాటలు, సంగీత, సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వేడుకల్లో పూర్వ విద్యార్థులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో అలూమినీ డిప్యూటీ డైరెక్టర్ క్రాంతికిరణ్, కాలేజ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ సింధు, పూర్వ విద్యార్థులు ఈశ్వర్‌ప్రసాద్, దినకర్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





జేఎన్‌టీయూహెచ్‌లో ప్రపంచ పూర్వ విద్యార్థుల సమ్మేళనం గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న వీసీ కట్టా నర్సింహారెడ్డి, రెక్టార్ గోవర్ధన్, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ తారాకల్యాణి, అలూమినీ డైరెక్టర్ సురేశ్‌కుమార్, పీఆర్‌వో ప్రసన్న తదితరులు